



గూడూరులో మోహన్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆటో డ్రైవర్లు


తగ్గిన పత్తి సాగు

- నకిలీల బెడద, లోటు వర్షపాతం ప్రభావం - 72 శాతమే సాగు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాగు ఈ ఏడాది తగ్గుతోంది. ఒక వైపు నకిలీల బెడద, మరో వైపు లోటు వర్షపాతం పత్తి సాగుపై ప్రభావం చూపుడుతున్నారు. దీంతో ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 72 శాతం మాత్రమే పత్తి సాగు అయింది...

పత్తి సాగు ప్రధానంగా ఉండే జిల్లాల్లో కర్నూలు జిల్లా కూడా ఒకటి. ప్రతి ఏడాది జిల్లాలో అత్యధికంగా పత్తి పంటను సాగు చేస్తారు. అలాంటి పత్తి పంట సాగు ఈ ఏడాది తగ్గేటట్టు కనిపిస్తోంది. ఒక వైపు నకిలీ విత్తనాల వల్ల ప్రతి ఏడు రైతులు నష్టాలు మూట కట్టుకుంటుండగా మరో వైపు ఈ ఏడాది లోటు వర్షపాతం పత్తి పంట సాగుపై ప్రభావం చూపుతున్నాయి. తొలకరి వర్షాలు ప్రారంభమై దాదాపు నెల కావస్తున్నా ఇప్పటి వరకూ ఖరీఫ్ సాగుకు అడుగులు ముందుకు పడటం లేదు. జిల్లాలో మొత్తం సాధారణ సాగు 10,53,900 ఎకరాలు కాగా 7,56,662.5 ఎకరాల్లో మాత్రమే రైతులు విత్తనాలు వేశారు. వర్షాలు ఆశించిన రీతిలో పడకపోవడంతో విత్తనం విత్తేందుకు రైతులు సందేహం వ్యక్తం ఛస్త్రవ్యూఅష్త? జిల్లాలో ప్రధాన పంటగా ఉండే పత్తి సాధారణ సాగు 6,25,067.5 ఎకరాలు కాగా 4,55,577.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. 72.65 శాతం పంట సాగైంది. వర్షం లేకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రాంతాల్లో పత్తి చెట్లు ఎండిపోతున్నాయి. గత రెండేళ్లుగా పత్తి విత్తనాలు రైతులకు నష్టాలను మిగిల్చాయి. రెండేళ్ల క్రితం అత్యధికంగా క్వింటా పత్తి రూ.12,500 వరకూ పలికింది. దీంతో గతేడాది పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపారు. సాధారణ సాగుకు మించి పత్తి పంటను సాగు చేశారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొన్ని పత్తి విత్తనాల కంపెనీలు కల్తీ విత్తనాలను యథేచ్ఛగా అమ్మి సొమ్ము చేసుకున్నాయి. దిగుబడులు లేకపోవడంతో రైతులు నష్టాలను చవిచూశారు. నకిలీ విత్తనాల దాటికి 5 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టపోయింది. సూపర్ కాటన్, జంగి, ఆదిత్య, అభిర, తడాకా, సూపర్, వింధ్య, లయన్, స్టాలిన్, 3228, కిలాడీ, 429 సూర్య, బిగ్‌బాస్, రాధిక, బిజి 2 వంటి 30 రకాల కంపెనీల విత్తనాలను కొని పంట దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోయారు. కోట్లల్లో రైతుల పెట్టుబడి మట్టిపాలైంది. మరో వైపు కల్తీ పత్తి విత్తనాల రాక ఆరంభమైంది. కల్తీ విత్తనాలు యథేచ్ఛగా మార్కెట్‌లోకి వచ్చి చేరుతున్నారు. నకిలీ, కల్తీ విత్తనాలపై దృష్టి సారించాల్సిన వ్యవసాయశాఖ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. జిల్లా పునర్విభజనలో నేపథ్యంలో తనిఖీలు చేసేందుకు సిబ్బంది కొరత ఉందని సాకుగా చెబుతున్నారు. ఏప్రిల్ నుంచే వ్యవసాయాధికారులు బృందాలుగా ఏర్పడి విత్తన శుద్ధి కేంద్రాల్లో తనిఖీలు చేయాల్సి ఉండగా ఆ ఊసే లేకుండా పోయింది. బిటి విత్తనాలకు సంబంధించి కో మార్కెటింగ్ లేకపోవడంతో సెంట్రల్ సీడ్ లైసెన్సు కలిగిన కంపెనీలకు చెందిన రకాలతో వివిధ కంపెనీలు ఆయా బ్రాండ్లతో బిటి పత్తి విత్తనాలను సిద్ధం చేస్తున్నాయి. కొన్ని కంపెనీల పేర్లతో కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చి చేరుతున్నాయి.



నకిలీ విత్తనాల వల్ల కాయలు లేని పంట (ఫైల్)

నేటి నుంచి ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర వర్క్‌షాపు

తొలిరోజు భారీ ప్రదర్శన - బహిరంగసభ - రెండురోజుల వర్క్‌షాపులో ప్రధాన సమస్యలపై చర్చ

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

'కర్నూలు నగరంలో ఈనెల 16 ,17 తేదీల్లో ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. తొలిరోజు బళ్లారి చౌరస్తానుంచి ఎస్‌టిబిసి కళాశాల మైదానం వరకు భారీ ప్రదర్శన ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో బహిరంగసభ నిర్వహిస్తారు. బహిరంగ సభలో రాతీయ, రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారు. అనంతరం వర్క్‌షాపు నిర్వహిస్తారు. వర్క్‌షాపునకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు , ముఖ్యనాయకులు పాల్గొంటారు.' అని ఆటో యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 16న ఆటో , ఇతర రంగాల వాహనాలు , డ్రైవర్లు ఉదయం 11 గంటలకు బళ్ళారి చౌరస్తా నుండి ర్యాలీ బయలుదేరి కొత్త బస్టాండ్ రాజ్‌విహార్ పెద్ద పార్కు, పాత కంట్రోల్ రూమ్ చిన్న పార్క్ మీదుగా ఎస్‌టిబిసి కళాశాల గ్రౌండ్‌కు ర్యాలీ కొనసాగుతుందన్నారు.

అనంతరం ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో వేలాదిగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు హెయిర్ బస్ డ్రైవర్లు, లైట్ వెహికల్ డ్రైవర్లు, టాటా ఏసీ డ్రైవర్లు తుఫాన్ డ్రైవర్లు అందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జరుగు బహిరంగ సభలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింహారావు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎపి. గఫూర్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శివాజీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు, జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె.దివాకర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.తిమ్మప్ప, ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి బి.రాధాకృష్ణ, ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి పి.మహమూద్, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రైవేట్ స్కూల్ బస్సు యూనియన్ కార్యదర్శి సిద్దయ్య, హైర్ బస్సు యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభలో అన్ని రంగాల డ్రైవర్లు ర్యాలీలో బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పెద్ద మార్కెట్ వద్ద గల లక్ష్మీనరసింహ కళ్యాణమండపంలో ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి వర్క్‌షాపులో చర్చించే ప్రధాన సమ్యలు

ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి. జిఒ నెంబర్ 21ని, ఈ చలానా పద్ధతిని రద్దు చేయాలి. పెట్రోల్ డీజిల్ ఇన్సూరెన్స్ ధరలు తగ్గించాలి. ప్రైవేట్ ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలి. బ్యాంకుల ద్వారా ఆటోలు కొనడానికి ఋణాలు ఇవ్వాలి. ఆటో స్టాండ్‌లు ఏర్పాటు చేయాలి. నగరంలో పెరిగిన ట్రాఫిక్ అనుగుణంగా ఫ్లైఓవర్ నిర్మించాలి. ఆటోనగర్ ఏర్పాటు చేయాలి. పై ప్రధాన సమస్యలను రెండు రోజుల రాష్ట్ర వర్క్‌షాపులో చర్చిస్తామని ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ తెలిపారు.

16వ రోజు ఎస్‌ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

- మెయిన్స్ పరీక్షకు 510 మంది ఎంపిక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఎపిఎస్‌పి 2 వ బెటాలియన్ లో 16 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్‌కుమార్, కర్నూలు ఎస్‌పి జి.కృష్ణకాంత్, కడప జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్, సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షించారు. 800 మంది అభ్యర్థులకు గాను 740 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 681 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 601 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 601 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 412 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 601 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 489 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఎస్ఐ మెయిన్స్ పరీక్షకు శుక్రవారం 510 మంది అర్హత సాధించారు.



దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను పరిశీలిస్తున్న డిఐజి ఎస్. సెంథిల్‌కుమార్, కర్నూలు ఎస్‌పి జి.కృష్ణకాంత్, కడప జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్, సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణ కాంత్ పటేల్



నిరసన ప్రదర్శన చేస్తున్న క్లాప్ డ్రైవర్లు

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

- క్లాప్ డ్రైవర్ల పోరాటానికి సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం ఆగదని స్వచ్ఛఆంధ్రప్రదేశ్ క్లాప్‌డ్రైవర్ల రెండో రోజు ఆందోళనకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ క్లాప్ డ్రైవర్లు 2వ రోజు శుక్రవారం ఉద్యమానికి సిఐటియు నగర నాయకులు డి.కుమార్ అధ్యక్షతన పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోలు నిలబడు స్థలం నుండి క్లాప్ డ్రైవర్ లందరూ ర్యాలీగా వచ్చి 8వ డివిజన్ శానిటేషన్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. తిరిగి క్లాప్ ఆటోల నిలుపు స్థలం దగ్గరకు వెళ్లారు. సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ దేశాయి, మారేళ్ల రామాంజనేయులు(విజయ్), సిఐటియు న్యూ సిటీ నగర ప్రధాన కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్కీం ద్వారా ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్త సేకరిస్తూ చెత్త ద్వారా అనేక ప్రయోజనాలు, ఆదాయం రావడానికి కష్టపడి పని చేస్తున్నటు వంటి క్లాప్ డ్రైవర్లకు 4 నెలలనుండి 8నెలల వరకు జీతాలు లేకపోవడం బాధాకరమన్నారు. రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు ఇవ్వక పోగా ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం స్కిల్డ్ వర్కర్లుగా డ్రైవింగ్ లో నైపుణ్యం కలిగి లైసన్ కలిగిన డ్రైవర్లకు రూ.18500 , ఇఎస్ఐ, పిఎఫ్, వీక్లీ ఆఫ్ లు, పని భద్రత కల్పించాలని ఉన్నవాటిని అమలు చేయకుండా 2 సంవత్సరాల నుండి క్లాప్ డ్రైవర్ల జీతంలో కట్ చేస్తున్నారన్నారు. వారి అకౌంట్లో జమచేయడం లేదని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన చేస్తామన్నారు. ఈ నెల19 లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే 20 తేది నుండి క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.



సిఎం పర్యటనకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య, జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్

సిఎం పర్యటనకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 19న జిల్లాలోని కృష్ణగిరి మండలం, లక్కసాగరం పంప్‌హౌస్ వద్ద 68 చెరువులకు నీరు అందించే పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్న సందర్భంగా జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. హెలిప్యాడ్ నుండి పైలాన్ ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పటిష్ట భద్రతకు పోలీసు బందోబస్తు ఏర్పాట్ల గురించి మాట్లాడారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంయుక్తంగా రెవిన్యూ, పోలీసులు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్‌పి, జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి, పత్తికొండ ఆర్‌డిఒ మోహన్ దాస్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వెల్దుర్తి ఇంచార్జ్ సిఐ మురళీ మోహన్, పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌యులో ఘనంగా ఇంజనీర్స్ డే

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇంజనీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి విసి ఎ.ఆనందరావు రెక్టార్ సివి.కృష్ణారెడ్డి రిజిస్ట్రార్ బాయినేని శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విసి మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప ప్రాజెక్టుల నిర్మాణంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య పాత్ర ఉందన్నారు. అలాంటి మహనీయుని జీవిత చరిత్రను విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న విసి ఆనందరావు, తదితరులు



ఈ తాండ్రపాడులో పనులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం ఈ. తాండ్రపాడు గ్రామంలోని బెస్తవారి స్మశానానికి వెళ్లేందుకు నిర్మించిన సిసి రోడ్డు పనులను సిపిఎం నాయకులు శుక్రవారం పరిశీలించారు. గ్రామ సర్పంచి బాలపీర, సిపిఎం మండల నాయకులు హుస్సేనయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా బెస్తవారి స్మశానానికి వెళ్లేందుకు రోడ్డు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. రోడ్డు వేయాలని గ్రామప్రజలు కోరగా సర్పంచి, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు గ్రామ పెద్దలు కలిసి పంచాయతీలో తీర్మానం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిగ్రామ సచివాలయానికి రూ. 20 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధుల్లో భాగంగానే ఈ.తాండ్రపాడు బెస్తవారి స్మశానానికి సీసీ రోడ్డు వేశామన్నారు. వీటిని ఎమ్మెల్యే నిధులు అని చెప్పుకుంటూ స్థానిక వైసిపి నాయకులు ప్రచారం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మునిస్వామి, మమ్మద్ హుస్సేన్, గ్రామ పెద్దలు తెలుగు శాలన్న, ప్రసాదు, రాముడు, వీరేష్, జమ్మన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-మద్దికేర

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టీచర్స్ డే నీ పురస్కరించుకుని సెప్టెంబర్ 5న కెవిఆర్ బాలికల పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో పాల్గొన్న కెజిబివి బాలికలకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు విద్యార్థినిలకు అందించారు. ఎంఇఒ రంగస్వామి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించడం చాలా ముఖ్యమని , విద్యార్థినిలు చదువులోనే కాకుండా మరి ఇతర అంశాల్లోనూ ముందుండే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరచడం కోసం, విద్యా రంగంలో ఉన్న సమస్యలు తీర్చడం కోసం, నిరంతరం విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న సంఘం సంఘం అని అన్నారు. మండల విద్యాధికారి-2 గోపాల్, కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు పీరా పాల్గొన్నారు.





మార్కెట్ హమాలి కృష్ణవేణి ఆకస్మిక మృతి

రూ. 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులోని 19వ నెంబర్ గల అంగడిలో మహిళాచాట హమాలిగా పనిచేస్తున్న ఎన్. కృష్ణవేణి శుక్రవారం మార్కెట్ యార్డ్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందారు. కృష్ణవేణి కుటుంబానికి రూ.10 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని మార్కెట్ యార్డ్ కమిటీ, అంగడి యజమాని ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ యూనియన్ల గౌరవాధ్యక్షుడు టి.రాముడు, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్. సాయి బాబా, మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కార్మికులకు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో 1000 మందికి పైగా దుమ్ము దూలికి పనిచేస్తున్న వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించలేదని చాలామంది కార్మికులు పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా మార్కెట్ యార్డ్ కమిటీ ద్వారా కాని అంగడి యజమానుల ద్వారా కాని అందలేదన్నారు. 19వ నెంబరు అంగడి లో పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన ఎన్.కృష్ణవేణి కుటుంబాన్ని ఆదుకోవాలని రూ.10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు తగిన విధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి గోవింద హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షుడు ఎస్.మహమ్మద్ రఫీ, కోత హమాలి యూనియన్ నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మహిళా కార్మికులు ,హమాలి కార్మికులు పాల్గొన్నారు.



మార్కెట్ అధికారులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

అర్హులకు సంక్షేమ పథకాలు : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఉదయం, సాయంత్రం ఇందిరా గాంధీ నగర్ 43వ వార్డు 111,113 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి జగనన్న అందిస్తున్న సేవల గురించి సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని అన్నారు. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైసిపి నాయకులు అడ్వకేట్ రాజేష్, వాహేదా, నాగేశ్వరావు, రంగన్న, రైల్వే ప్రసాద్, ప్రసాద్, షఫి, రేణుక, షమీమ, సుశీల,సంజమ్మ , సచివాలయం, మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ నాయకుడు మృతి

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని పోలకల్ కు చెందిన మండల వైసిపి సీనియర్ నాయకులు చిన్న నాగప్ప (56)శుక్రవారం ఆకస్మికంగా మతి చెందారు. గత 30 ఏళ్లుగా రాజకీయంలో ఉంటూ ప్రజాదరణ పొందారని, వైసిపిలో సర్పంచి గా పోటీ చేశారని, అకాలమృతి చెందారన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కెనరా బ్యాంకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ శుక్రవారం పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను కల్లూరు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న తమ శిక్షణ సంస్థ కార్యాలయంలో అందజేయాలని కోరారు.



ఉద్యోగుల అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్‌ఒ

ఉద్యోగుల అర్జీలకు సకాలంలో పరిష్కారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని ఉద్యోగుల అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్‌రావు జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు ఉద్యోగుల నుండి వినతులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. స్పందన అర్జీల తరహాలోనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ శాఖకు ఎన్ని గ్రీవెన్స్‌లు పంపించడం జరిగిందన్న విషయాలను కూడా నమోదు చేస్తామన్నారు. సిపిఒ అప్పలకొండ, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

-అవినీతి గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు
-ధర్నాచౌక్‌లో టిడిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని,14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేయడం హేయమైన చర్య అని జనసేనా జిల్లా నాయకులు సురేష్ బాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ధర్నాచౌక్ లో టిడిపి చేపట్టిన నిరాహార దీక్షకు జనసేన పార్టీ కర్నూలు జిల్లా నాయకులు సురేష్ బాబు, జనసేన నాయకులు హర్షద్, సుధాకర్, షబ్బీర్, బజారి, మహబూబ్ బాషా, సతీష్ సంఘీభావం తెలిపారు. చింతా సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రతిపక్షాల గొంతును నొక్కాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నారని అధికారంలో మీరే ఉన్నారని సిఐడి మీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పనిచేస్తున్నాయి నిరూపించే దమ్ము ధైర్యం రాష్ట్ర ప్రభుత్వానికిఉందా అని సవాల్ విసిరారు. అవినీతి గురించి మాట్లాడే హక్కు వైసిపి ప్రభుత్వానికి లేదని, 16 నెలలు జగన్మోహన్ రెడ్డి అక్రమ ఆస్తుల కేసుల్లో జైల్లో గడిపిన రోజులు మర్చిపోయారా అని అన్నారు. వైసిపి అవినీతి నాయకులని అందరిని రోడ్లమీదకి జనసేన పార్టీ ఈడ్చుకొస్తుందని ధ్వజమెత్తారు.

టిడిపి గెలుపును ఆపలేరు

సి బెళగల్ : చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టినంత మాత్రాన వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపును ఆపలేరని టిడిపిమాజీ కన్వీనర్ చిన్న తిమ్మప్ప పేర్కొన్నారు. శుక్రవారం పోలకల్‌లో మండల నాయకులు, కార్యకర్తల సమక్షంలో సుంకులమ్మ గుడిలో బాబు రిమాండ్ తర్వాత కడిగిన ముత్యంలా బెయిల్ పై రావాలని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. మాజీ ఎంపిపి దేవరాజు, మాజీ జడ్‌పిటిసి చంద్రశేఖర్, సోముడు, సోమప్ప పాల్గొన్నారు.



కర్నూలు ధర్నాచౌక్‌లో దీక్షలను సందర్శించిన టిడిపి నేత టిజి.భరత్, జనసేన సురేష్

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

- 25న తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా - రైతులు పెద్ద ఎత్తున పాల్గొనండి : ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం పట్టణంలోని జిల్లా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్‌లో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జూన్‌లో కొద్దిపాటి వర్షం పడటం చేత సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా పడిందని, అయినా జిల్లాలో పత్తి, వేరుశనగ, ఆముదము, సద్దలు, కొర్రలు, మొక్కజొన్న, ఉల్లి, తదితర పంటలు సాగు చేశారన్నారు. వర్షాలు వస్తే పంటలు వస్తాయని రైతన్నలు ఆశించారు కానీ జూలై, ఆగస్టు నెలలో వర్షాలు రాకపోవడం చేత పంటలన్నీ ఎండిపోయి ఎర్రబారడంతో పంటలను దున్నేశారని అన్నారు. లోటు వర్షపాతంతోనే ఈ సంవత్సరం గత సంవత్సరం కన్నా సాగు విస్తీర్ణం



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

తక్కువగా ఉందన్నారు. కొన్ని పంటలు అరకోరా పండినప్పటికీ ధరలు లేక రైతులు నష్టపోయి పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాను తక్షణమే ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా రైతులను కరువు నుండి ఆదుకోవాలని ఈనెల 15 నుండి 20 దాకా సచివాలయాల ముందు ఆందోళన, 25వ తేదీన తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్నామని జిల్లా రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి హనుమంతు రంగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు కే మల్లయ్య, పి హనుమంతు, సూరి, కృష్ణ, జిల్లా నాయకులు వనజ వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, రాంపల్లి శీను, కౌతాళం వీరన్న, కోసిగి, వీరేష, నన్నూరు మధు, గోనెగండ్ల నరసింహులు, సిద్దయ్య గౌడ్, పెద్దకడబూరు పరమేష్, ఆస్పరి రంగస్వామి, ఆలూరు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

- కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - చిప్పగిరి

కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హతలే కొలమానంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అన్ని కూడా లబ్ధిదారులకు అందజేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం బెల్డోన గ్రామంలో గ్రామ సర్పంచ్ కరివేముల సావిత్రి అధ్యక్షతన మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య,వైసీపీ మండల కన్వీనర్ రంగస్వామి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి గుమ్మనూరు జయరాం, దేవరగట్టు ఆలయ చైర్మన్ శ్రీనివా సులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి జయరాంకు పూలు వర్షంతో ఘనంగా స్వాగతం పలికి,గజమాలతో సన్మానించారు. అనంతరం మంత్రి గ్రామంలోని పూర వీధుల గుండా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గూర్చి వారికి అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామానికి 20 లక్షల రూపాయలు కర్చు చేస్తుందని, వాటిలో గ్రామంలో డ్రైనేజీ కాలువలు,సిసి రోడ్డు నిర్మించుటకు ప్రాధాన్యత పనులు చేసుకోవడానికి మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్క రించడానికి జల జీవన్ పథకం కింద రూ.57 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి ఇంటింటికి కొళాయిలు ద్వారా మంచినీళ్లు అందిస్తామన్నారు. ఈ పనులు కూడా వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరో ఎనర్జీఎస్ ద్వారా రూ.15 లక్షలు గ్రాంట్లు కుందన గుర్తి గ్రామానికి విడుదల చేస్తున్నామన్నారు. మండలంలో నగరడొన గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులు 70 శాతం పూర్తయిందని,రాబోయే మూడు నెలల కాలంలో రిజర్వాయర్ పనులు పూర్తి అవుతాయన్నారు. ఏబీసీ కాలువకు నీరు వచ్చేటట్లుగా ప్రత్యేక తూము ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతకుముందు మంత్రి సచివాలయ అధికారులతో సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాలపై అడిగి వివరణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మల్లికార్జున, వైస్ ఎంపీపీ నరసింహులు,మాజీ చైర్మన్ నిరంజన్ ప్రసాదు,సర్పంచులు గోవిందరాజులు, ప్రేమ్ కుమార్,నీలకంఠ, భీమ వైసిపి కో కన్వీనర్ హనుమన్న, ,విక్రాంత్ రెడ్డి, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న,బెల్డోన గోవిందు, ధర్మేంద్ర,శ్రీధర్. షేకన్నా,బాలు,సతీష్, గిరి, గురునాథ్ ఎస్సీ మండల కన్వీనర్ నాగరాజు ఎంపీడీవో కొండయ్య, సీఐ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి జయరాం

చంద్రబాబు తప్పు చేయలేదని నిరూపించుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి తాను సాక్షాదారాలతో తప్పు చేయలేదని నిరూపించుకుంటే చాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టిడిపి హయాంలో పెన్షన్ కావాలంటే మండల కార్యాల యాలకు లేదా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని చెప్పారు. అనంతరం అర్హులైన వారికి పెన్షన్‌ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి, ఇన్చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, జడ్పీటీసీ మజ్జిగ గోవిందమ్మ, నాయకులు పెట్రోలు బంక్ శీను , వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


నూతన పింఛన్ దారులతో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

వైసిపి ఓటమి ఖాయం

- టిడిపి రిలే నిరాహార దీక్షలకు జనసేన మద్దతు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రజలను రాక్షస పాలన నుంచి కాపాడడానికి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన జనసేన, టిడిపి పార్టీల పొత్తుతో ఇక వైసిపికి ప్యాకప్ కావడం ఖాయమని జనసేన ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మెగా అభిమానుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్లప్ప పేర్కొన్నారు. శుక్రవారం ముందుగా మల్లప్పపార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసిస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు మల్లప్ప ప్రకటించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నాయకత్వంలో కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అధ్యక్షతన సందర్శించి దీక్ష చేపట్టిన టిడిపి కార్యకర్తలకు నాయకులకు పూలమాలలు వేసి అభినందించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును కక్ష సాధింపు చర్యతోనే జైల్లో వేశారని ఆరోపించారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని దుర్మార్గమైన దుష్ట పాలనను అంతమధించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అప్సర్ బాష, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అల్తాఫ్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ ముజిబా అహ్మద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోనే అంబేద్కర్ విగ్రహం వద్ద మరో వర్గం కొనసా గుతున్న దీక్ష శిబిరాన్ని జనసేన ఇన్చార్జి మల్లప్ప సందర్శించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్రప్ప పెద్ద మసీదు కమిటీ చైర్మన్ సౌదిరావూఫ్ ల నాయకత్వంలో మూడోరోజు సాగింది. ఈ దీక్ష శిబిరంలోనూ మల్లప్ప తోపాటు టిడిపి నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామచంద్ర, ఫక్రుద్దీన్, శిక్షావలి, సోమశేఖర్ రెడ్డి, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : పట్టణంలోని సోమప్ప సర్కిల్లో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సుందర్ రాజు, కొండయ్య చౌదరి, కలీముల్లా, దయాసాగర్, తురెగల్ నజీర్ అహ్మద్, రంగస్వామి గౌడ్, మిఠాయి నరసింహులు మాట్లాడారు. అలాగే ముస్లిం సోదరులు జమియా మసీదు నందు చంద్రబాబు నాయుడు విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


దీక్ష శిబిరంలో సంఘీభావం తెలిపిన ఉమాపతి నాయుడు, మల్లప్ప

పాముకాటుతో బాలుడు మృతి

ప్రజాశక్తి- దేవనకొండ

పాముకాటుతో బాలుడు మృతి చెందిన ఘటన మండలం లోని నల్లచెలిమల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కురువ సుధాకర్, గంగమ్మ దంపతు లకు ఇద్దరు కుమారులు. గురువారం రాత్రి తల్లిదండ్రులతో ఇంటిలో నిద్రిస్తు ఉండగా పెద్ద కుమారుడు రాహుల్(6) పాముకాటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమి త్తం ముక్కెళ్ల గ్రామానికి నాటు వైద్యం కోసం తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందా డు. ఆ బాలుడు మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి.


హోటల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

బాలనాగిరెడ్డి గెలుపునకు కృషి

- వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



ప్రజలే దేవుళ్లు వారి సేవలకే తమ జీవితాలు అంకితం ఇచ్చిన రాంపురం రెడ్డి సోదరులకు రుణపడి ఉంటానని వైసిపి మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీమిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సూచన మేరకు రాష్ట్ర నాయకత్వం మరోసారి వైసిపి మండలాధ్యక్షులుగా తనకు మళ్లీ అవకాశం ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మాదిరిగా కంటే రెట్టింపు స్థాయిలో రాంపురం రెడ్డి సోదరుల గెలుపుకు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పెద్దకడబూరు మండల అధ్యక్షులుగా రామ్మోహన్ రెడ్డి

పెద్దకడబూరు : పెద్దకడుబూరు మండల వైసిపి అధ్యక్షులుగా తనను నియమించినందుకు ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని బి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డికి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

ఆవోపా ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

ప్రజాశక్తి - ఆదోని

ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) అండ్ అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని శ్రీనగరేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. సివిల్ ఇంజనీర్లు ద్వారకానాథ్, ప్రణీత్, కిరణ్, సత్య నారాయణ, మణి రాజులను ఘనంగా సన్మానించారు. పట్టణ అవోపా అధ్యక్ష, కార్యదర్శులు వంకదారి శ్రీనాథ్ గుప్తా, మిర్యాల శ్రీధర్ మాట్లాడుతూ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, వేణు, విట్టా రాధిక, మిరియాల సరస్వతి, సభ్యులు ఈరన్న శెట్టి, రఘు, సంగీత, మమతశ్రీ, బిందు, కవిత, గీత, సంతోషి, వాసవి, విద్య, యశోద, పరిమళ పాల్గొన్నారు.



సన్మానించిన దృశ్యం

మడ్డి కొండపై కబ్జాదారుల కన్ను..

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద గ్రామానికి ఆనుకొని సర్వే నంబర్ 557/1లో 14 ఎకరాల 86 సెంట్లు మడ్డి కొండ కబ్జాకు గురవుతోంది. భూకబ్జాదారులు కొండలను కబ్జా చేస్తున్నా.. రెవెన్యూ అధికారులు చోద్యం చేస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. గ్రామ చుట్టుపక్కల భూములను భారీగా ధర పెరుగుతుండడంతో కొందరు కొండను కబ్జా చేసేందుకు పాల్పడుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేద కుటుంబాలు వందల సంఖ్యలో లబ్ధిదారులు గత సంవత్సరం కాలం నుండి దరఖాస్తు చేసుకుంటున్నా.. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేక వారికి ఇంటి స్థలాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి కబ్జాకు గురి అవుతున్న భూములను రెవెన్యూ అధికారులు గుర్తించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంపిణీ చేయవచ్చు కదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పరిశీలించిన అధికారులు

కబ్జాకు గురయిన భూమిని తహశీల్దార్ హుస్సేన్ సాబ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దినో జూ కుమార్ శుక్రవారం పరిశీలించారు. అధికారులు తూతూ మంత్రంగా కబ్జా కాబడిన భూమిని పరిశీలించారని, కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకొని, పేదలకు పంపిణీ చేయాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.


కబ్జా భూమిని పరిశీలిస్తున్న అధకారులు

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేని, పరిశుభ్రత, నాణ్యత పాటిం చని హోటళ్ల యజమానులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అధి కారి రాజగోపాల్ మాట్లాడుతూ సానిక హోటల్లో తనిఖీలు నిర్వహించామని, నిబంధనలను పాటించని హోటళ్లకు మొదటి నోటీసులు ఇసా మని, కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని అన్నారు. వినియోగదారులకు అంద జేసే ఆహార పదార్థాలు నాణ్యతతో అందజేయా లని, పరిశుభ్రత పాటించాలని సూచించారు.

ఆర్‌టిసి స్థలం లీజుకు టెండర్లు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని 6,292 చదరపు గజాల ఖాళీ స్థలం 15 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ మహ్మద్ రఫీ శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.apsrtc.ap.gov.in వెబ్ సైట్ నుంచి ఫారం డౌన్ లోడ్ చేసుకొని 27న 2 గంటల లోపు కడప ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఆఫీసులో సమర్పిం చాలన్నారు. 16న ఆదోని ఆర్టీసీ గ్యారేజ్‌లో జరిగే ప్రీబిడ్ సదస్సుకు హాజరు కావాలన్నారు.

చంద్రబాబు కోసం ప్రార్థనలు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలు నుండి క్షేమంగా తిరిగి రావాలని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆకాంక్షిం చారు. ఆదోని చందా సాహెబ్ దర్గాలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ పెద్దలు అప్సర్ బాష, అల్తాఫ్ హుస్సేన్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్ కెఎం ముజీబ్, సాదుల్లా, అరిఫ్, ఇక్బాల్ బాష, గడ్డం ఫక్రుద్దీన్, సజ్జాద్ బాష, వలి శుక్రవారం ప్రత్యేక నమాజ్ చేశారు. ఈ సందర్భం గా ఉమాపతి నాయుడు మాట్లాడారు. ప్రజలే జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్తారన్నారు. నాయ కులు బుద్దారెడ్డి, ఆరెకల్ రామ కృష్ణ, బోయ రాజు కేబీ మల్లికార్జున, నెట్టేకల్ మహేష్ యాదవ్, రవీంద్ర సింగ్,శివ, స్వామి నాథ్ తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న

నిరుద్యోగ సమస్యపై పోరాటాలకు సిద్ధం

- డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా నిరుద్యోగ యువతను మభ్యపెడుతూ మోసం చేస్తుందని సెప్టెంబర్ చివరి నాటికి మోగా డీఎస్సీ, గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయ్యకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రామన్న హెచ్చరించారు. శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం పట్టణంలో భగత్సింగ్ కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి. రాఘవేంద్ర అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ, రాష్ట్రంలో ఖాళీగా 2.35 లక్షల ఉద్యోగాలను ఒకే సారి భర్తీ చేస్తానని జగన్ ఇద్దరు యువతకు తీరని ద్రోహం చేశారని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సురేష్ కుమార్, వీరేశ్, ఉచీర్, మైన దాసు, ప్రకాశ్, నాగిరెడ్డి,గోవర్ధన్ శీను, వీరేంద్ర, యం. రామన్న పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చూపాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తేవాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన అండర్ 14- 17 క్రీడా పోటీలను ప్రారంభిం చారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మె ల్యేకు మండల విద్యాధికారులు మోహనుద్దీన్, రాఘన్న ప్రధానోపా ధ్యాయులు హంపయ్య పూలమాలలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు, అమ్మఒడి, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలతో ఎంతో మేలు చేకూర్చుతున్నారని కొనియాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్థులు ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని ఈ పాఠశాలలో చదివిన ఆయన స్థల దాతగా చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా చదివి పాఠశాల కు గుర్తింపు తెవాలని కోరారు. ఇటీవల కౌతాళం మండలం లోని పొదలకుంట గ్రామానికి చెందిన సోమనాథ్ గంగమ్మ కుమార్తె శివ లింగమ్మ కెజిబివిలో చదువుతూ అమెరికాకు వెళ్లడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం క్రీడా మైదానంలో విద్యార్థిని, విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. రిబ్బన్ కట్ చేసి వాలీ బాల్, కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి జడ్పీటీసీ మజ్జిగ గోవిందమ్మ, నాయకులు పెట్రోలు బంక్ శీను ఎస్ఐ కిరణ్, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, చెట్నేహళ్లి సర్పంచ్ అంజిని, ఉప సర్పంచ్ లు హెూటల్ పరమేష్, వీరనాగప్ప ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్ శెట్టి, రామాంజనేయులు, విద్యా కమిటీ చైర్మన్ సబ్జల్లి, పాఠశాల సిబ్బంది, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కొళాయిని ప్రారంభించిన ఎమ్మెల్యే :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థుల సౌకర్యార్థం నీటి కొళాయిని ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయనకు పైపులైన్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కోరగా.. స్పందించిన ఆయన గ్రామ సర్పంచ్ భీమయ్యను ఆదేశించి నెలలోపే పూర్తి చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలతో కొనియాడారు. **నందవరం :** మండల విద్యాశాఖ అధికారి సుదర్శన్ రెడ్డి మండల కేంద్రమైన నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ అనీఫ్, సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్, మేరీ, శేఖరప్ప, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు. **పెద్దకడబూరు :** పెద్దకడబూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీడా పోటీలను ఎంఇఒ శ్రీరామమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమా రాజేశ్వరి ప్రారంభించారు. వివిధ పాఠశాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు శశికళ, శివ, హరిత, మనోహర్, దుబ్బన్న, జాన్, శాంతిరాజు పాల్గొన్నారు.


క్రీడాకారులతో ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, చిత్రంలో నిర్వహకులు

ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

- వైభవంగా ధ్వజారోహరణ

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవా లు ముగిశాయని దేవాల య సహాయ కమిషనర్ వాణి తెలిపారు. శుక్రవారం పుణ్యక్షేత్రంలో వైభవంగా ధ్వజ అవరో హరణ కార్యక్రమం నిర్వహిం చారు. దేవాల యం నుండి దేవాలయ అధికారులు పుణ్యక్షేత్రం సమీపంలోని తుంగభద్ర దిగువ కాలువలో పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, వేద పండి తులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సూపర్డెం ట్‌లు రామ్మోహన్, మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


ధ్వజ అవరోహరణ నిర్వహిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ఊరి చెంతనే వైద్య సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామీణ ప్రజలు ఎలాంటి వ్యయ ప్రయాసలకు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఊరిచెంతనే ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం పరిధిలో ఇస్వి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ శ్యామల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి పైలట్ క్యాంపును నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఎంపీపీ దానమ్మ,జెడ్పిటిసి అరుణమ్మ, ఎంపీడీవో గీతావాణి, డిప్యూటీ డిఅండ్ ఎమ్హెచ్ఓ రాధా,వైద్యులు ఇమ్రాన్, విద్యాశాఖ అధికారి శివరాములు,ఇన్చార్జి ఇఓపిఆర్డి నాగరాజ్, తాలూకా సిఐ నిరంజన్ రెడ్డి,ఎస్సై శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, పంచాయతీ కార్యదర్శి కళావతి, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.


రైతులకు ఉచితంగా లింగాకర్షక బుట్టల పంపిణీ చేస్తున్న దృశ్యం

పత్తిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

ప్రజాశక్తి - ఆదోని రూరల్

మండలం పరిధిలో డణాపురం గ్రామంలో జాగృతి ప్రాజెక్టులో భాగంగా యల్డిసి, బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తిలో గులాబి రంగు నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ రమేష్ నాయక్, లక్ష్మణ్, ఎల్డిసి కంపెనీ ప్రతినిధి యు.ఉపేంద్ర రెడ్డి, బేయర్ క్రాఫ్ సైన్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ సంతోష్ హాజరై పత్తిలో గులాబి రంగు నివారణ, క్రిమి సంహారక మందుల వాడకం, తదితర సమస్య రక్షణ పద్ధతులను రైతులకు వివరిం చారు. అనంతరం రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి అశోక్ రెడ్డి,ఎంపీటీసీ హనుమయ్య,సర్పంచ్ ఆంజినయ్య, భాస్కర్ రెడ్డి, తిన్మారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణపై నోరు జారితే మూల్యం


- మాలమహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఎస్‌సి వర్గీకరణకు అనుకులంగా వ్యవహరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మాలమహానాడు జిల్లా నాయకులు జై భీమ్ యువదళం నాయకుల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం ఎస్‌సి వర్గీకరణపై రాజకీయ పార్టీలు నోరుపారెసుకుని రాజకీయం చేస్తే మాత్రం ఆ పార్టీలకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. యువదళం యువ నాయకులు మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని వారి త్యాగాన్ని వృధా కానీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం రాము నర్సింహా రఘు ఉసెని తిమ్మప్పలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు


సర్టిఫికెట్‌ను అందజేస్తున్న జెవివిఇ రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్

యువత రక్తదానం చేయాలి

ప్రజాశక్తి-ఆలూరు

యువత,పెద్దలు రక్త దానం చేసి మరొకరికి ప్రాణదాత కావాలని స్వచ్ఛంద సేవకుడు ఉగాది రాము యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాల్ టెక్నిక్ కళాశాల ప్రాంగణం నందు జాన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్,గోపి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవకుడు ఉగాది రాము యాదవ్ అధ్యక్షతన 75వ సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ పురస్కరిం చుకుని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 75 మంది విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉగాది రాము యాదవ్ మాట్లాడారు. విద్యార్థులకు,యువతకు ప్రభుత్వ పాల్ టెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నపు రెడ్డి ,ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు కృపాకర్,గవర్నమెంట్ ఐటిఐ,ప్రైవైట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ,ప్రైవైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీద సరిటిఫికెట్ అందచేశారు. ఆలూరు యువత మసాలా జగన్, సురేంద్ర,అంబన్న, అంజి,మనోహర్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శనివారం 16 సెప్టెంబర్ 2023
5
నంద్యాల





వర్చువల్ గా మెడికల్ కళాశాలను ప్రారంభిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ఉన్న నీటి వనరులే ఆధారం

- సక్రమంగా వినియోగించుకోండి
- రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రచారం చేపట్టాలి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్‌బి.అంజాద్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్‌బి. అంజాద్ బాషా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రస్తుతం శ్రీశైల జలాశయం నుండి లభ్యమైన నీటి వనరులను సక్రమంగా వినియోగించుకుని ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా సంబంధిత జల వనరుల శాఖ ఇంజనీరింగ్, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం ఉన్న 855 అడుగుల నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుని రైతులు వేసుకున్న పంటలను కాపాడుకోవాలన్నారు. రైతులు వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తత ప్రచారం కల్పించాలని ఇరిగేషన్, వ్యవసాయ అధికారులను మంత్రి ఆదేశించారు. కెసి కెనాల్ కింద ఇప్పుడు కూడా రైతులు నాట్లు వేసుకుంటున్నారని, సాగునీటి కాలువలకు నీళ్ల ఇచ్చే యధార్థ స్థితిని రైతులకు వివరించి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ పరిధిలోని వ్యవసాయ బోర్డుల ద్వారా ప్రత్యేక డ్రైవ్ పెట్టి రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ మాట్లాడుతూ నీటి వనరుల లభ్యతను బట్టి సాగునీటి కాలువలకు కాలుక్యులేషన్ ప్రకారం నీటిని విడుదల చేయాలన్నారు. ఆర్‌బికెల పరిధిలోని వ్యవసాయ అధికారుల ద్వారా రెండు రోజుల్లో గ్రామ గ్రామాన దండోరా వేయించి రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. గడివేముల మండలం పారుమంచాల గ్రామంలో దేవదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు సిసిఆర్ కార్డుల జారీకి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్‌కు రెండు టిఎంసిల నీటిని విడుదల చేయాలని సూచించారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రైతులు చిరు ధాన్యాలను ప్రత్యామ్నాయ పంటలుగా వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. శ్రీశైలం, నందికొట్కూరు ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, తోగూర్ ఆర్థర్ మాట్లాడుతూ కెసి కెనాల్‌కు వారబంధీ పద్ధతిన నీటిని సరఫరా చేసి రైతులు వేసిన పంటలను కాపాడాలని సూచించారు. టీరా, కావేరీ సీడ్స్ నకిలీ విత్తన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వక్ఫ్ భూములు, దేవదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు రైతు భరోసా, పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గోరుకల్లు, అవుకు రిజర్వాయర్‌లను నీటితో నింపాలన్నారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 25 వేల ఎకరాల్లో రైతులు మిరప పంట సాగు చేశారని, నాసిరకం విత్తనాల వల్ల పంట నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యాన, ఆర్ఎఆర్ఎస్ అధికారులు సంయుక్తంగా పంటను పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలన్నారు. విత్తనాలు పంపిణీ చేసిన సంబంధిత నర్సరీలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు జల వనరుల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, డిఆర్ఓ పుల్లయ్య, జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, అన్ని ప్రాజెక్టుల ఇంజనీర్లు, వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

వైద్య విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

- ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా
- మెడికల్ కాలేజీని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైద్య విద్యా రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ఖచ్చితమైన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ప్రారంభిస్తున్న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంజాద్ బాషా మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, ఈ నాలుగేళ్లలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మరో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి నేడు 5 కాలేజీలు ప్రారంభించడం చారిత్రాత్మక విషయమన్నారు. గతంలో ఎవరూ ఆలోచన చేయని విధంగా సిఎం ముందు ఆలోచనతో వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యశ్రీతో పాటు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో కనివినీ ఎరుగని రీతిలో ఖాళీలన్నీ భర్తీ చేశామన్నారు. జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణం కోర్టు సమస్యలు, అడ్డంకులు, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రత్యేక చొరవతో జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో అతి తక్కువ కాలంలోనే మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నా మన్నారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మెడికల్ కళాశాల ప్రారంభ నేపథ్యంలో జిల్లా ప్రజల కల నెరవేర్చారని ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల ఎంపి.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డిలు మెడికల్ కళాశాల ప్రారం భోత్సవంపై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైద్య విద్యార్థులు తదితరులు రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సరళ రెడ్డి పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

హనుమంతు జీవితం ఆదర్శనీయం

- సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్



హనుమంతు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, ఎ.రాజశేఖర్ తదితరులు

ప్రజాశక్తి - పాములపాడు

ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇంచార్జి హనుమంతు జీవితం యువతకు ఆదర్శమని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ అన్నారు. హనుమంతు సంతాప సభ సొంత గ్రామమైన పాములపాడు మండలం లింగాలలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న అధ్యక్షతన నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు డాలు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, శేషు హనుమంతుపై రాసిన పాటను పాడారు. హనుమంతు చిత్రపటానికి నాయకులు రమేష్ కుమార్, ఏ రాజశేఖర్ పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ హనుమంతు మరణం ప్రజాశక్తికి, పార్టీకి తీరని లోటన్నారు. ఈ ప్రాంతంలో దళిత కుటుంబంలో జన్మించి అందరితో సంబంధాలు పెంచుకొని ఎంతో స్థాయికి ఎదిగారన్నారు. ఆయనకు ఉన్న సంబంధాలతో ప్రజాశక్తికి, పార్టీకి ఎంతో సహకారం అందించి ఈ ప్రాంత సమస్యల పరిష్కారాన్ని కూడా కృషి చేశారన్నారు. దళిత నియోజకవర్గంలో పార్టీకి అవకాశం వస్తే హనుమంతును ప్రపోజ్ చేయాలన్న ఆలోచన కూడా ఉండేదన్నారు. అంతటి స్థాయికి ఎదిగిన హనుమంతు హఠాన్మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ముందుకు రావాలని సూచించారు. సిపిఎం సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్ మాట్లాడుతూ లింగాలలో జన్మించి క్రీడాకారునిగా జాతీయ స్థాయికి ఎదిగి ఉప సర్పంచ్‌గా లింగాల గ్రామంలో పనిచేసి, పాములపాడు ప్రజాశక్తి విలేకరిగా పని చేస్తూ డివిజన్ ఈ రెండు తాలుకాలలో ఇతర రాజకీయ పార్టీ నాయకులు ఎంతో మందితో సన్నిహితంగా ఉంటూ పార్టీ ఉద్యమానికి పార్టీకి ప్రజాశక్తికి ఎంతగానో శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. పాములపాడు పార్టీ కార్యాలయ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమన్నారు. సమాజ మార్పు కోసం పనిచేసిన వ్యక్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కొనియాడారు. ప్రజాశక్తి డెస్క్ ఇంఛార్జి పానుగంటి చంద్రయ్య మాట్లాడుతూ హనుమంతు పాములపాడు విలేకరిగా కొనసాగి డివిజన్ ఇంఛార్జి అయ్యారన్నారు. తీసుకున్న టాస్క్ ప్రకారం ప్రజాశక్తి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రజాశక్తికి కాక పార్టీ ఉద్యమాల్లోనూ పనిచేశారన్నారు. 2000 సంవత్సరం విద్యుత్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఏడో తరగతి చదివేటప్పుడే బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా గుర్తింపు పొంది జాతీయ స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి అన్నారు. ఓ నిబద్ధతతో పనిచేసి ఈ ప్రాంతంలో అందరి ఆదరాభిమానాలను పొంది ఆదర్శప్రాయంగా జీవించారన్నారు. పాములపాడు వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ హనుమంతు మరణం పై కన్నీటి పర్వతమయ్యాడు. ఈయన కన్నీటి పర్వతం అందరిని దుఃఖించే విధంగా చేసింది. సిపిఎం నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా ఆయన ప్రతిభ ఏడో తరగతిలోనే గమనించిన తాము అప్పట్లో అసోసియేషన్ అధ్యక్షునిగా అంబాల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఆడించేందుకు ఎంతో కృషి చేశామన్నారు. సిపిఎం నాయకులు రణధీర్ మాట్లాడుతూ ఆయనతో 1997లో లింగాలలో యువజన సంఘంగా కలిసి పనిచేశామన్నారు. ఈ ప్రాంతంలో ఆనాటి రోజుల్లో ఎన్నో కార్యక్రమాలపై పార్టీ ఉద్యమాలలో కలిసి పనిచేశామన్నారు. జిల్లా నాయకులు నరసింహ నాయక్ మాట్లాడుతూ 2011లో తాను గిరిజన సంఘం నాయకుడిగా వచ్చినప్పుడు హనుమంతు ఇన్చార్జిగా ఉండి పార్టీ ఉద్యమ తీరుపై తనకు వివరించారన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్ మాట్లాడుతూ ఓ సందర్భంలో ఇతరులు తనపై దాడి చేసినప్పుడు ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని హుటాహుటిన ఎస్సై దగ్గరికి వచ్చి ఫిర్యాదు రాసిన సందర్భం ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బాదర్ల, సిపిఎం నాయకులు రామ్ నాయక్, ఎస్ ఆర్ రమణ, బాల యేసు, మహిళా సంఘం నాయకురాలు రవణమ్మ, సామేలు, అబ్దుల్ ఘని, శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, శివుడు పాల్గొన్నారు.



సంతాపసభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

చిన్నరాజు చెరువు తూము షట్టర్ తొలగింపు

- వృధాగా పోతున్న సాగు నీరు

ప్రజాశక్తి - రుద్రవరం



మండలంలోని కొండమాయపల్లి చిన్నరాజు చెరువు తూము షట్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంతో సాగు నీరంతా వృధాగా పోతోంది. మూడు రోజుల క్రితం తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా నీరు రంగారెడ్డి చెరువు, పెద్దరాజు చెరువు, చిన్న రాజు చెరువుతోపాటు బి.నాగిరెడ్డిపల్లె, పేరూరు చెరువులకు చేరుతుంది. ఈ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన రైతులు తూముల దగ్గర ఇష్టానుసారంగా షట్టర్లను తొలగిస్తూ ఉండడంతో సాగునీరు నిరంతరం పారుతూ ఉండడంతో వృధా అవుతోందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురవకపోతే వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువులకు, తాగునీటికి ఇబ్బంది కాకుండా ముందస్తుగా అధికారులు అరకొరగా వస్తున్న నీటిని చెరువులకు మళ్లించి నింపుతున్నారు. కొందరు రైతులు చెరువుల కింద ఆశతో పంటలు సాగు చేసుకుంటున్నారు. కొండమాయపల్లి చిన్నరాజు చెరువు తూము దగ్గర షట్టర్‌ను కావాలనే కొందరు వ్యక్తులు తొలగించి నీటిని వృధా చేస్తున్నారని కొందరు రైతుల ఆరోపిస్తున్నారు. మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంటనే తూము మరమ్మతులను చేయించి నీటిని సక్రమంగా రైతులకు అందించాలని కోరుతున్నారు.

మిరప, ఉల్లి రైతులకు అవగాహన

ప్రజాశక్తి - డోన్

కర్నూలు నగరంలోని ఉద్యాన శాఖ కార్యాలయంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ 2023 ద్వారా మిరప, ఉల్లి రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ సప్తశైల సుమిత్ర రాజేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సప్తశైల సుమిత్ర రాజేష్

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19వ తేదీ డోన్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సిఎం పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎఎస్‌పి వెంకటరాముడుతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డోన్ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులకు అప్పగించిన పనులు ప్రోటోకాల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశం, బహిరంగ సభా ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులకు సూచించారు. సభా వేదిక ప్రాంతంలో తాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డోన్ మున్సిపల్ కమిషనర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి, సంబంధిత మండలాల తహశీల్దారులు, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సిఎం పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

30 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని గోనవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు పాణ్యం శాసనసభ్యులు రాంభూపాల్ రెడ్డి సమక్షంలో వైసిపిలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు. గోరుకల్లు జలాశయం నుండి నీటిని సాగుకు వినియోగపరుస్తూ పంటలు కాపాడుతున్నామని, డిగ్రీ కళాశాల సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, రాజ, కరుణాకర్ రెడ్డి, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

సమస్త జీవరాశులకు రక్షణ కవచం 'ఓజోన్'

ప్రజాశక్తి - బనగానపల్లె

సమస్త జీవరాశులకు రక్షణ కవచం ఓజోన్ పొర అని నేషనల్ గ్రీన్ కోర్ రీజినల్ కోఆర్డినేటర్ వి.కుమార్ బాబు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుని నుండి వెలుపడే అతి శక్తివంతమైన అతి నీలలోహిత కిరణాలను శోచించుకొని సకల జీవకోటికి రక్షణగా నిలిచేది ఓజోన్ పొర అన్నారు. ప్లాస్టిక్ తయారీని, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. రూమ్ స్ప్రేలు, ఏసీల వాడకం తగ్గించడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఓజోన్ పొరను రక్షించుకోవచ్చన్నారు. జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ పినాకపాని మాట్లాడుతూ ఓజోన్ పొర నాశనం కావడం వల్ల భూతాపంతో ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణంలో తీవ్ర మార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల వరదలు, కరువు వస్తున్నాయని, చర్మ క్యాన్సర్, రకరకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి లక్ష్మీదేవి, రెండో బహుమతి గీతిక, మూడో బహుమతి నాగచైతన్య, వక్తృత్వ పోటీలలో మొదటి బహుమతి సుప్రియ, రెండో బహుమతి సురేఖ, మూడో బహుమతి అనిత, డ్రాయింగ్ పోటీలలో మొదటి బహుమతి వినిల, రెండో బహుమతి శేష శేయనా రెడ్డి ,మూడవ బహుమతి వైష్ణవి సాధించినట్లు ఇన్చార్జి హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఆనంద సుశీల రాము రషీదా బేగం కష్ణయ్య సుబ్బ రాయుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** భూమి చుట్టూ ఉన్న ఓజోన్ పొరను రక్షించుకుందామని జిల్లా రిసోర్స్ పర్సన్ నాగేంద్రకుమార్ కోరారు. చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయినిలు రామలక్ష్మి, వసంత, కాశమ్మ, వైదేహి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవ ర్యాలీని శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.సునీత ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓజోన్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో శాలి సాహెబ్, పర్వీన్, గోవిందరాజులు, సుమలత, రామకృష్ణయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



బనగానపల్లె : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

ఈ నెల 18న వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ కోరారు. శుక్రవారం డోన్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో గణేష్ కమిటీ, విశ్వహిందూ పరిషత్ కమిటీ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. ఈ నెల 20న జరిగే గణేష్ నిమజ్జనం వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో కర్నూలు జిల్లా ముఖ్య కార్యదర్శి నాగఫని శాస్త్రి, జిల్లా కార్యధ్యక్షుడు సందడి సుధాకర్, విశ్వహిందూ పరిషత్, గణేష్ కేంద్ర సమితి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి, జిల్లా సహకార్యదర్శి రామకృష్ణ, డోన్ ప్రకండ కార్యదర్శి రాజేష్, సందు రమణ, హనుమంత రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

హైకోర్టు న్యాయవాదిని కలిసిన జన సైనికులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి ఆళ్లగడ్డ తాలూకా నాయకులు, హైకోర్టు న్యాయవాది గోగిశెట్టి నరసింహారావును శుక్రవారం ఆయన స్వగ్రామమైన వీరారెడ్డి పల్లెలో ఆళ్లగడ్డ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడిగా చేయవలసిన కార్యక్రమాలను గురించి చర్చించారు. కార్యక్రమంలో నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నరసింహారావును కలిసిన జనసేన మల్లయ్య బృందం



మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యత వివరిస్తున్న దృశ్యం

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - నంద్యాల

మట్టి వినాయక విగ్రహాలను వాడడం వలన పర్యావరణాన్ని పరిరక్షించినట్లు అవుతుందని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సెక్రటరీ ఎంజిపి. రవీంద్రనాథ్, మాధవి లత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కోసం బాల బాలికలచే మట్టి వినాయకుల ప్రతిమలను చేయించి, వాటి విశిష్టతను తెలియజేశారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది, టిడిపి రాష్ట్ర సెక్రెటరీ వెద్దుర రామచంద్ర రావుతో కలిసి 6 వేల మట్టి వినాయక విగ్రహాలను శనివారం ఉదయం 10 గంటల నుండి లక్ష్మి గణపతి గుడి, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో, ఆదివారం అభయ ఆంజనేయ స్వామి గుడి, టెక్కె మెయిన్ రోడ్‌లో ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పుర ప్రజలందరు మట్టి వినాయక విగ్రహాలను తీసుకొని పూజించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని ముసలిమడుగు గ్రామం దళిత కాలనీలో మంచినీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే శుక్రవారం బోరు వేయించడంతో సమస్య పరిష్కారమయింది. దీంతో దళిత కాలనీవాసులు, గ్రామస్తులు ఎమ్మెల్యే ఆర్థర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కదిరి సుబ్బన్న, ఓబులేష్, వెంకటేశ్వర్లు, మరియదాసు, రమేష్, కన్నా, ప్రవీణ్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు ప్రయాణికులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-డోన్

పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ముగ్గురు ప్రయాణికులకు డోన్ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ శుక్రవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు డోన్ నుండి కర్నూల్, కర్నూల్ నుండి డోన్‌కు పల్లె వెలుగు బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులు బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్‌లో టికెట్ వెనకాల పేరు, ఫోన్ నెంబర్ రాసి వేసిన వారికి డ్రా తీసినట్లు తెలిపారు. మొదటి బహుమతి డోన్ ఆర్‌వి.రమణ, రెండవ బహుమతి డోన్ బి.బాలకృష్ణ, మూడవ బహుమతి కర్నూల్‌కు చెందిన ఏ.నరసప్పలకు బహుమతులు అందజేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని కోరారు.



బహుమతులను అందిస్తున్న డిపో మేనేజర్ ఎం.శశి భూషణ్

ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఈఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పివి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్, డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి యం రామ మోహన్, డాక్టర్ గెలివి సహదేవుడు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు ఇంజనీర్ జి రామన్న సౌజన్యంతో కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. **పాణ్యం :** ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సార్ బీసీ ఇంజనీరు అమృతసాగర్, కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, హెచ్‌ఓడి డాక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హెచ్వోడీలు శేషయ్య, వీరేష్, నీరజ, మల్లి, రమా, ఫరూక్ పాల్గొన్నారు. **డోన్ :** ప్రాజెక్టుల రూపకర్త మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ అన్నారు. పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులు హిందీ సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, రాధ, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రమేష్, దేవేంద్రప్ప, భారతి, వెంకట లక్ష్మీ, రఘునాథ్, ఎస్తేరమ్మ, లీలావతమ్మ, మధుసూదన్ రెడ్డి, సుబ్బారాయుడు, భూకాంతరెడ్డి, మద్దిలేటి, విజయకుమార్, సుబాన్, జయ సుబ్బా రాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, సంజీవరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** పట్టణంలోని బిల్డర్స్ కార్యాలయంలో మోక్షం గుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిల్డర్ ఇంజనీర్ మక్బుల్ హుస్సేన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఇంజనీర్స్ జక్రియ అలీ బేగ్, అక్బర్ బాషాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త మహబూబ్ వలి, ఇంజనీరు మహమ్మద్ నయీమ్, జీఎం టాకీస్ ప్రొప్రైటర్ దస్తగిరి భాషా, గంగా ఎలక్ట్రికల్ యాజమాన్యం గంగాధర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, గౌండా షేక్షావలి, మహమ్మద్ రఫీ, బాబు నూర్ హమీద్ హుస్సేన్, పెయింటర్ ప్రసాద్, మక్బూల్, సతీష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఇంజనీర్స్ దినోత్సవ పురస్కార గ్రహీతలతో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు

డోన్ ప్రభుత్వ వైద్యశాలలో అక్రమాలు

- విచారణ జరిపి వైద్యులను సస్పెండ్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణులు ఆపరేషన్లలో గైకాలజిస్ట్ వైద్యులు చేస్తున్న అవకతవకలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అవినీతి వైద్యులను సస్పెండ్ చేయాలని సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కోయలకొండ నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ నగర్ కార్యదర్శి షేమిమ్ బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు పట్టణ, మండలం నుంచే కాకుండా ప్యాపిలి, బేతంచెర్ల, కర్నూలు జిల్లాలోని వెల్దుర్తి, క్రిష్ణగిరి, తుగ్గలి మండలాల నుంచి నిత్యం గర్భిణులు కాన్పుల కోసం వస్తుంటారని తెలిపారు. 30 పడకలుగా ఉన్న ప్రభుత్వ వైద్యశాల 50 పడకలకు పెంచారని, ముగ్గురు మహిళ గైకాలజిస్ట్ వైద్యులను ప్రభుత్వం నియమించిందన్నారు. సేవలందించాల్సిన వైద్యులు గర్భిణుల కుటుంబాల నుంచి డబ్బు దోపిడీకి పాల్పడుతున్నారని చెప్పారు. కడుపులోని శిశువు అడ్డం తిరిగిందని, ఉమ్మ నీరు తక్కువ ఉందని అనేక రకాలుగా చెబుతూ వైద్యులు పట్టణంలో సొంత ప్రైవేట్ హాస్పిటల్‌కి టెస్టుల పేరుతో గర్భిణులను పంపిస్తూ వేల రూపాయలు కాజేస్తున్నారని అన్నారు. వైద్యశాలలో సిజేరియన్ సౌకర్యం ఉన్నా వైద్యులు సిండికేట్‌గా ఏర్పడి పట్టణంలోని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌తో ఒక వైద్యురాలు, కర్నూల్‌లో ఉన్న రెండు నర్సింగ్ హోమ్‌తో ఇద్దరు వైద్యులు ఒప్పందం చేసుకొని గర్భిణులను అక్కడికి పంపించి ప్రభుత్వం నుంచి వచ్చే ఆరోగ్య శ్రీ ద్వారా బిల్లులు మంజూరు చేసుకుంటూ నెలకు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. వైద్యుల అవకతవకలపై సమగ్రమైన విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ షేక్ హనీఫ్ హుస్సేన్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి, రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, అశోక్, సురేష్, మహిళా సమైక్య పట్టణ నాయకురాలు అమృత, షబానా, రత్న జయమ్మ, మాదేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సూపరింటెండెంట్‌కి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జాతీయ పోటీలకు బర్డ్స్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండలం ముత్యాలపాడు బర్డ్స్ స్కూల్ విద్యార్థులు ఈ నెల 9, 10న గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జంప్ రోప్ పోటీలలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం బర్డ్స్ పాఠశాలలో విజేతలను అధినేత వలపర్లపాల్ రాజా రావు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో బర్డ్స్ పాఠశాల విద్యార్థులు 7 మంది పాల్గొనగా నలుగురు బంగారు, కాంస్య పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు సాధించారు. అక్టోబర్ 14, 15, 16న జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పి.సంజనశ్రీ, దస్తగిరి, వైష్ణవిలు అండర్-12 విభాగంలో, ఎ.కళ్యాణి అండర్-14 విభాగంలో పాల్గొంటారని హెచ్ఎం సిందూర తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బర్డ్స్ విద్యాసంస్థల అధినేత వలపర్లపాల్ రాజా రావు క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రవిశంకర్‌ని, కో ఆర్డినేటర్ భాస్కర్‌ని, బోధన, బోధనేతర సిబ్బందిని అభినందించారు.

టిడిపి ఓటమి ఖాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో టిడిపి ఓటమి ఖాయమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు సచివాలయం-2 పరిధిలోని ఎం. తండా, చక్రవర్తులపల్లె గ్రామాల్లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు సర్పంచి శంకరమ్మ భాయి, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. శుక్రవారం నందికొట్కూరు మండలం వడ్డేమాన్ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. సమస్యలు ఉంటే తక్షణమే అధికారులను పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ శుకూర్, కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **వెలుగోడు :** మండంలోని వేల్పనూరు గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం మూడో రోజు సాగింది. గతేడాది ఏప్రిల్ 21న వెలుగోడు రిజర్వాయర్‌లో పుట్టి ప్రమాదంలో వేల్పనూరు గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసులు, సతీమణి శీలం మద్దమ్మ మృతి చెందారు. వారి సంతానానికి రూ. 1 లక్ష 26 వేల చెక్కుతో పాటు దుస్తులు ఎమ్మెల్యే అందజేశారు. ఎంపిపి లాలం రమేష్ ఆధ్వర్యంలో వెలుగోడు సర్పంచ్ వేల్పుల జైపాల్, నంద్యాల తహసిల్దార్ శ్రీనివాసులు, వెలుగోడు రైస్ మిల్లర్స్ ,తన స్నేహితుల సహకారంతో విరాళాలు సేకరించారన్నారు. ఆర్థిక సహాయం పొందిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, తిరుపం రెడ్డి, బన్నూరు అంకిరెడ్డి, బన్నూరు జనాభా రెడ్డి, శంషుర్‌అలీ, తెలుగు రాజు, శీను, రమణ, నారాయణ, మండల అధికారులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** పేదవాడి గుండె చప్పుడు తెలిసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎస్బిఐ కాలనీలో కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో 148వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరం, మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్, వాసగిరి రమేష్, వాసగిరి సుధాకర్, టైలర్ శివ, పరమేశ్వర రాజశేఖర్, శంకర్ నాయక్, ఆర్ వి సుబ్బారెడ్డి, సుధాకర్, బోయ సుబ్బరాయుడు, రామచంద్రా రెడ్డి, భాస్కర్ రెడ్డి, గిరి, కౌన్సిలర్, వార్డు ఇన్చార్జిలు, అధికారులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాబోయే ఎన్నికల్లో వైసిపి తప్పక విజయం సాధిస్తుందని బేతంచెర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో తాసిల్ పేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కన్వీనర్ లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు గూని నాగరాజు, కౌన్సిలర్ నిరంజన్, కిరణ్, దస్తగిరి, చంద్రశేఖర్, రమేష్, తిరుమలేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



చాగలమర్రి : సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే



నందికొట్కూరు మండలంలో..



వెలుగోడు : బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి



నంద్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - పగిడ్యాల : వినాయక చవితి పండగను పురస్కరించుకొని గణేష్ విగ్రహాల ప్రతిష్టకు అనుమతి తప్పనిసరిగా ఉండాలని ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున గణేష్ విగ్రహ ప్రతిష్ట కమిటీలకు సూచించారు. శుక్రవారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్ట కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసేటప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. డ్రమ్స్ బ్యాండ్ షర్టు, బాణసంచా సౌండ్ పొల్యూషన్ లేకుండా విగ్రహాలు నిమజ్జనానికి తరలించాలన్నారు. మైక్ సెట్ ఏర్పాటు చేసుకోవాలంటే డిఎస్పి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయుల సంగతులు జరిగినా అది కమిటీ వారిదే బాధ్యతని అన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై నాగార్జున

వైసిపి మండల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ నియోజవర్గంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుల నియామకం జరిగింది. చాగలమర్రి మండలానికి కుమార్ రెడ్డి, ఆళ్లగడ్డ మండలానికి కొసెట్టి నాగేశ్వరరావు, దొర్నిపాడు మండలానికి బత్తుల నాగేశ్వరరావు, సిరివెళ్ల మండలానికి ఇందూరు ప్రతాప్ రెడ్డి, ఉయ్యాలవాడ మండలానికి బుడ్డా చంద్రమోహన్ రెడ్డిని నియమించారు. అలాగే పట్టణ అధ్యక్షులుగా కులూరు నరసింహారెడ్డిని నియమించారు.

కొత్తపల్లి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి

కొత్తపల్లి : వైసిపి కొత్తపల్లి మండల కన్వీనర్‌గా కిచ్చన్నగారి సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు పార్టీ అధిష్టానం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల కన్వీనర్ ఎంపికైన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్‌కు జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, నాయకులు అభినందనలు తెలిపారు.

పగిడ్యాల మండల అధ్యక్షులుగా పుల్యాల నాగిరెడ్డి



పగిడ్యాల : వైసిపి పగిడ్యాల మండల అధ్యక్షులుగా మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి నియమితులయ్యారు. వైసిపి రాష్ట్ర అధిష్టానం పుల్యాల నాగిరెడ్డిని అధ్యక్షులుగా నియమిస్తూ శుక్రవారం ఆదేశాలు ఇచ్చింది. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో పుల్యాల నాగిరెడ్డికి మండల అధ్యక్ష పదవి దక్కింది. పార్టీలో ఎంతో చురుగ్గా పని చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా కృషి చేస్తున్నందుకు వైసిపి అధిష్టానం మండల అధ్యక్షులుగా నాగిరెడ్డిని నియమించింది.

రుద్రవరం మండల అధ్యక్షులుగా కందుకూరి ప్రసాద్ రెడ్డి



రుద్రవరం : వైసిపి రుద్రవరం మండల అధ్యక్షులుగా నరసాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కందుకూరి ప్రసాద్ రెడ్డిని అధిష్టానం నియమించింది. యువ నాయకుడు కందుకూరి ప్రసాద్ రెడ్డి సేవలను గుర్తించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డిల సహకారంతో రుద్రవరం మండల అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.

ప్యాపిలి మండలాధ్యక్షుడుగా మల్లికార్జున రెడ్డి



ప్యాపిలి : వైసిపి ప్యాపిలి మండల అధ్యక్షుడిగా మల్లికార్జున రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవి తనకు ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు పార్టీకి ఆహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆత్మకూర్ రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు అసురఫ్ అలీ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణ పొలిమేరలో సుమారు 800 ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారని, సరిగ్గా వర్షాలు కురవక పంటలు దెబ్బతిన్నాయని, అడవి పందుల వలన ఉన్న కాస్త పంట కూడా దెబ్బతింటున్నాయని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే రైతన్నలకు మేలు చేసే చర్యలు చేపట్టాలని కోరారు.

30 వరకు పంట నమోదు : ఎఒ

ప్రజాశక్తి - బేతంచెర్ల : ఖరీఫ్ పంటల నమోదును ఈ నెల 30 లోపల చేసుకోవాలని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంతవరకు 81 శాతం వరకు పంట నమోదు జరిగిందని, మిగితా 19 శాతం పంట నమోదు చేయించుకోవాల్సిన రైతులు వెంటనే వారి వారి గ్రామాలలో సమీపంలో గల రైతు భరోసా కేంద్రం లోని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.

ఆరోగ్య ఇంటింటి సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

ప్రజాశక్తి - పాములపాడు : మండలంలోని కృష్ణరావుపేటలో ఆరోగ్య ఇంటింటి సర్వేను ఎంపీడీవో గోపికృష్ణ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో హెల్త్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటిని సందర్శించి సర్వే చేస్తున్నట్లు చెప్పారు.

కడిగిన ముత్యంలా బయటికి వస్తారు

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా త్వరలో బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలు ర్యాలీగా వెళ్లి ఖాజీవాడ మసీదులో ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అన్వర్ సాహెబ్, టిప్‌టాప్ కలాం, అల్తాప్ హుసేన్, హర్షద్, హమ్మ ద్ హుస్సేన్ , షేక్షావలి తదతరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రెండో రోజు సామూహిక నిరాహార దీక్షలను టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి ముస్లిం మత పెద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, అబ్జర్వర్ దేవల్ల మురళి, నాయకులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరులో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు మూడవ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లాపురం బాషా, ఫక్రుద్దీన్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరి రాజు, రాజేంద్ర రెడ్డి, నాఘుర్ ఖాన్, బిసి సెల్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, శ్రీనివాసులు, నాగార్జున, మేదరి రమణయ్య, ఎస్టీ నాయకులు నరసింహా, నాగార్జున, మల్లికార్జున, నాయకులు సుదర్శన్, పుల్లయ్య, శ్రీరామ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రమణా రెడ్డి, రామ్ ప్రసాద్ రెడ్డి, పస్పిల్ మున్నా, షఫీవుల్లా, మల్లికార్జున రెడ్డి, రమేష్ గౌడ్ పాల్గొన్నారు. **సంజామల :** సంజామలలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమని బిసి ఇందిరా నిరాహార దీక్ష చేశారు. నాయకులు తోకల మద్దిలేటి, మల్కి హుసేని వెంకటసుబ్బయ్య, మాధవతో పాటు పలువురు కార్యకర్తలు ఆమెకు మద్దతు ప్రకటించారు. అలాగే జనసేన పార్టీ కార్యకర్తలు బీసీ ఇందిరకు మద్దతు ప్రకటించారు. **గడివేముల :** గడివేములలో బాబుకు తోడుగా మేము సైతం రిలే నిరాహార దీక్ష టిడిపి మండల అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ దీక్షకు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి మంచాలకట్ట గ్రామం నుండి మోటార్ సైకిల్‌పై ర్యాలీగా వచ్చారు. ఈ దీక్షలో పాణ్యం ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సీతారామరెడ్డి, నాయకులు పంట రామచంద్ర రెడ్డి, దిలీప్ రెడ్డి, మల్లికార్జున్ నాయుడు, చిందుకూరు సర్పంచి అనసూయమ్మ, గడివేముల సర్పంచి రవణమ్మ, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్, ఒడ్డు లక్ష్మీదేవి కరిమద్దల ఈశ్వర్ రెడ్డి, శివారెడ్డి. గని హర్ష, వండుట్ల సర్పంచ్ గంగాధర్ రెడ్డి, యువ నాయకుడు గణేష్ రెడ్డి, రాచమల్ల శీను, కంది శ్రీనివాసులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలో మూడవ రోజు తాలూకా తెదేపా నాయకులు భార్గవ్ రామ్ నాయుడు నిరాహార దీక్ష చేపట్టారు. అహోబిలం నుంచి టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, బలిజ సంఘం నాయకులు గూడూరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో రమణ, వీరభద్రుడు, గంగాధర్, బాలాచారి, చిన్న ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి రాంబాబు తో పాటు మరికొంతమంది ఆళ్లగడ్డకు చేరుకొని సంఘీభావం తెలిపారు. మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, శివారెడ్డి, కాంట్రాక్టర్ నన్నేబాయ్ గారి జిలాన్ తదితరులు పాల్గొన్నారు. **అలాగే** చంద్రబాబు బయటకు రావాలని పాత మసీదులో ముస్లిం మత పెద్ద హాజీ సాదిక్ ఆధ్వర్యంలో మాజీకౌన్సిలర్ సలాం, హకీంలతోపాటు పలువురు ముస్లిం సోదరులు ప్రార్ధనలు నిర్వహించారు. **పాములపాడు :** చంద్రబాబు బయటికి రావాలని మండల కేంద్రంలోని మైనార్టీ సోదరులు జామీయా మసీదులో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ, మైనారిటీ నాయకులు కసిం సాహెబ్ , ఉస్మాన్ బాషా, గోబీ రషీద్, విద్యార్థి నాయకులు బాబా వలి, అశ్రవలి, నబీ రాసులు, గఫూర్ బాషా పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టును దేశంలోని మేధావులు, పార్టీలు, ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నాయని ఆ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు చిట్టంబట్ల భరద్వాజ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగు యువత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సాయంత్రం శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జ్ బుడ్డా రాజశేఖర్ రెడ్డి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. నాయకులు కంచర్ల చిన్న లింగారెడ్డి, కంచర్ల మనోహర్ రెడ్డి, టిడిపి ప్రచార కమిటీ అధ్యక్షుడు సిద్దయ్య, తాటికొండ బుగ్గ రాముడు, కొరకంచి శంకర్, పెట్రోల్ బంక్ కృష్ణారెడ్డి, సంత జూటూరు సర్పంచ్ ఎలగల రామ చంద్రుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వెలుగోడు :** శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు వెలుగోడు పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టి, మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఖలీల్ ఖాన్, నియోజవర్గ మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్, రాష్ట్ర మైనార్టీ నాయకులు హిదాయత్ అలీ ఖాన్, సీనియర్ నాయకుల అమీర్ హంజా, ఆసర్ వజీర్ ,డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని, క్షేమంగా రావాలని పట్టణంలోనిఆల్-ఫురన్ మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా, దూదేకుల మాజీ చైర్మన్ బాబన్, మాజీ సీడ్ చైర్మన్ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనియర్ ఖలీల్ పాల్గొన్నారు.



బనగానపల్లెలో...



ఆళ్లగడ్డలో...



ఆత్మకూరులో...



సంజామలలో...



గడివేములలో...



బండి ఆత్మకూరులో...



వెలుగోడులో...